ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది:22.05.2025 సమయం:19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆపరేషన్ సిందూర్ తో ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేసి పాకిస్తాన్‌కు తగిన బుద్ధి చెప్పామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.
2. భారత్, పాకిస్తాన్ ల మధ్య చర్చలు ద్వైపాక్షికంగానే జరగాలన్న తన వైఖరిని మన దేశం ఈరోజు పునరుద్ఘాటించింది.
3. దక్షిణ కొంకణ్, గోవా, మహారాష్ట్ర, కర్ణాటకలోని తీరప్రాంతాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ గట్టి హెచ్చరిక జారీ చేసింది.
4. ఐపీఎల్ టీ20 క్రికెట్‌లో భాగంగా ఈ సాయంత్రం ఏడున్నర గంటలకు అహ్మదాబాద్‌లో జరిగే మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ జట్టు, లక్నో సూపర్ జెయింట్స్ తో ఆడుతుంది.

-------------------------------

**EVE.- PM AMRIT STATIONS**

ఆపరేషన్ సిందూర్ తో ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేసి పాకిస్తాన్‌కు తగిన బుద్ధి చెప్పామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. రాజస్థాన్‌లోని బికనీర్‌లో జరిగిన బహిరంగ ర్యాలీలో నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ.. ఉగ్రవాదుల దుశ్చర్యపై చర్య తీసుకోవడానికి ప్రభుత్వం సాయుధ దళాలకు స్వేచ్ఛ నిచ్చిందని, పాకిస్తాన్

మోకరిల్లేలా చేసే వ్యూహాత్మక ఉచ్చును పన్నడానికి ప్రభుత్వం మన త్రివిధ దళాలకు అనుమతించిందని అన్నారు. పాకిస్తాన్ మన దేశంతో ప్రత్యక్ష యుద్ధంలో ఎప్పుడూ గెలవలేదని, అందుకే ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం ద్వారా పరోక్ష యుద్ధానికి పాల్పడుతోందని ప్రధానమంత్రి దుయ్యబట్టారు

**--------- బైట్ నరేంద్ర మోదీ -----------**

ఉగ్రవాద సూత్రదారులను, ఉగ్రవాదాన్ని పోషించే ప్రభుత్వాన్ని భారతదేశం ఒకేలా పరిగణిస్తుందని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాదుల దాడి నేపథ్యంలో దేశ ప్రజలు ఉగ్రవాదులను నాశనం చేయాలని సంకల్పించారని, సాయుధ దళాల పరాక్రమంతో, దేశం ఆ ప్రతిజ్ఞను నెరవేర్చిందని నరేంద్ర మోదీ అన్నారు. పాకిస్తాన్‌తో వాణిజ్యంపై ఎప్పటికి చర్చలు ఉండవని, ఏదైనా చర్చ జరిగితే అది పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌పై మాత్రమే జరుగుతుందని ప్రధానమంత్రి అన్నారు.

**---------- బైట్ నరేంద్ర మోదీ -----------**

**NSD**

**----------------------**

**TG AMRIT BHARAT**

అమృత్ భారత్ రైల్వే స్టేషన్ల పథకం కింద తెలంగాణలో మూడు పునరాభివృద్ధి చేసిన రైల్వే స్టేషన్లతో సహా దేశవ్యాప్తంగా 103 స్టేషన్లను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు వర్చువల్‌గా ప్రారంభించారు. దీంతో హైదరాబాద్‌లోని బేగంపేట రైల్వే స్టేషన్ – అందరూ మహిళలే నిర్వహించే ఆధునిక రవాణా కేంద్రంగా

రూపాంతరం చెందింది. దానితో పాటు కరీంనగర్, వరంగల్ రైల్వే స్టేషన్లను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర బొగ్గు గనుల మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ... వచ్చే ఏడాది నాటికి రాష్ట్రంలో దాదాపు 40 స్టేషన్లను పునరాఅభివృద్ధి చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో 600 కిలోమీటర్లకు పైగా రైల్వే ట్రాక్ లకు - రైలు ప్రమాదాలను నిరోధించే కవచ్ లను అందించామని తెలిపారు. కరీంనగర్ నుండి - కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వరంగల్ నుండి - కేంద్ర భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పాల్గొన్నారు. ఈ పునరాభివృద్ధిలో భాగంగా ఎస్కలేటర్లు, లిఫ్టులు, విశాలమైన వెయిటింగ్ హాళ్లు, ఆధునిక టాయిలెట్లు, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ...

**--------- బైట్ శ్రీనివాస వర్మ ----------**

**NSD**

**-----------------------**

**MEA BRIEFING**

భారత పాకిస్తాన్ ల మధ్య చర్చలు ద్వైపాక్షికంగానే జరగాలన్న తన వైఖరిని మన దేశం  ఈరోజు పునరుద్ఘాటించింది. ఈ మధ్యాహ్నం న్యూఢిల్లీలో మీడియాతో విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ, చర్చలు, ఉగ్రవాదం కలిసి ముందుకు సాగలేవని అన్నారు. కొన్ని సంవత్సరాల క్రితం పాకిస్తాన్‌కు అందించిన ప్రముఖ ఉగ్రవాదుల జాబితాను మన దేశానికి అప్పగించడంపై చర్చించడానికి

కొత్తఢిల్లీ సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. జమ్మూ కాశ్మీర్‌పై జరిగే ఏదైనా ద్వైపాక్షిక చర్చ... పాకిస్తాన్ చట్టవిరుద్ధంగా ఆక్రమించిన భారత భూభాగం సమస్య నుంచి మాత్రమే ప్రారంభమవుతుందని ఆయన స్పష్టం చేశారు. పాకిస్తాన్ తాను సీమాంతర ఉగ్రవాదానికి మద్దతును విరమించుకున్నట్లు మనకు విశ్వాసం కల్పించేంత వరకు సింధు జలాల ఒప్పందం నిలుపుదలలో ఉంటుందని రణధీర జైశ్వాల్ తెలిపారు.

**---------- బైట్ రణధీర్ జైస్వాల్ ---------------**

**NSD**

**-----------------------**

**BREAK**

ఆకాశవాణి జాతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

-----------------------------

**GOA-VICE PRESIDENT**

రుజువుల ఆధారిత చెల్లుబాటు, డిజిటలైజేషన్, అనువాదాలు, పాఠ్యంతర అధ్యయనాల ద్వారా అందే మన దేశ ప్రాచీన విజ్ఞానాన్ని పునరుద్ధరించవలసి ఉందని ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్ ఈరోజు నొక్కి చెప్పారు. గోవాలోని రాజ్ భవన్‌లో ప్రాచీన వైద్య మహామహులుచరక్, సుశ్రుత విగ్రహాలను ఆవిష్కరించిన అనంతరం ఉప రాష్ట్రపతి మాట్లాడుతూ.. సాంప్రదాయ గ్రంథాలను అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు.

**NSD**

----------------------

**JAISHANKAR-ISRAELI DIPLOMATS**

వాషింగ్టన్ డి.సి.లో ఇజ్రాయెల్ దౌత్యవేత్తల హత్యను మన దేశం ఈరోజు తీవ్రంగా ఖండించింది. ఈ దారుణానికి పాల్పడ్డ దోషులను చట్టం ముందు నిలబెట్టాలని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఒక సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

**NSD**

----------------------

**MISRI JAPAN MEETING**

జపాన్ లోని టోక్యోలో ఈ రోజు విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ జపాన్ విదేశాంగ శాఖ ఉప మంత్రి తెకె హిరో ఫునకోసితో సమావేశమయ్యారు. విదేశాంగ కార్యదర్శి, ఉప మంత్రి చర్చల సందర్భంగా విక్రమ్ మిస్రీ ఉగ్రవాదాన్ని ఎంత మాత్రం సహించరాదన్న మన దేశ సందేశాన్ని అందించారు. ఈ సమావేశంలో భారత్, జపాన్ ప్రత్యేక వ్యూహాత్మక, భౌగోళిక భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లడంపై చర్చ జరిగింది. కాగా విక్రమ్ మిస్రీ జపాన్ సీనియర్ డిప్యూటి విదేశాంగ మంత్రి హిరో యుకి నమోజుతో కూడా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు భారత పసిఫిక్ ప్రాంతంలో భారత్, జపాన్ సహకారంపై పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నారు.

**NSD**

----------------------

**ENVIRONMENT**

2025 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సమీపిస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈరోజు దేశవ్యాప్తంగా 'ఒక దేశం - ఒక లక్ష్యం, ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయండి' అనే ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది. కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ ఈ సందర్భంగా ముందస్తు ప్రచార వీడియోను ప్రారంభిస్తూ, - ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ కాలుష్యంపై అవగాహన పెంచుకుని, సమిష్టిగా ముందుకు సాగాలని - సామాజిక మాధ్యమ పోస్టులో కోరారు.

**NSD**

------------------------

**MISS WORLD**

మిస్ వరల్డ్ 2025 పోటీదారులు – ఈ రోజు హైదరాబాద్ హైటెక్ సిటీలోని శిల్పారామంలో  చిత్రలేఖనం, కుండలు తయారు చేయడం, బుట్టలు నేయడం వంటి సాంప్రదాయ కళల మ్యూజియంను సందర్శించారు. మిస్ వరల్డ్ పోటీదారులు స్వయం సహాయక సంఘాల కళాకారులు, మహిళలతో కలిసి నృత్యం చేశారు. మహిళా, శిశు సంక్షేమ మంత్రి సీతక్క ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ....

**------------- బైట్ సీతక్క ------------**

**PN**

-------------------

**DAY IMD WEATHER**

దక్షిణ కొంకణ్, గోవా, మహారాష్ట్ర, కర్ణాటక లోని తీరప్రాంతాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ (IMD) గట్టి హెచ్చరిక జారీ చేసింది. దక్షిణ కొంకణ్-గోవా తీరంలో, తూర్పు మధ్య అరేబియా సముద్రంపై

అల్పపీడనం తీవ్రమై వాయుగుండంగా మారే అవకాశం ఉందని IMD శాస్త్రవేత్త డాక్టర్ ఆర్‌కె జెనామణి ఆకాశవాణి తో మాట్లాడుతూ...

**---------- బైట్ జనామణి ----------**

**NSD**

**----------------------**

**IPL**

IPL T20 క్రికెట్‌లో భాగంగా ఈ రోజు అహ్మదాబాద్‌లో జరిగే మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ జట్టు, లక్నో సూపర్ జెయింట్స్ తో ఆడుతుంది. ఈ మ్యాచ్ రాత్రి ఏడున్నర గంటలకు ప్రారంభమవుతుంది.

**NSD**

**----------------------**

**GAURAV EP-I**
**22.05.2025**
**EVE.- PM AMRIT STATIONS**

Prime Minister Narendra Modi today said that India has given a befitting reply to Pakistan by destroying terrorist's hideouts under the Operation Sindoor. He stated that the government had given the Armed Forces free hand to act, enabling all three services to execute a tactical entrapment that compelled Pakistan to kneel down. The Prime Minister stressed that Pakistan can never win a direct war with India and that is why it is involved in proxy war by promoting terrorism. Mr. Modi said this while addressing a public rally in Bikaner, Rajasthan.

**(S/B- PM)**

Prime Minister said, Operation Sindoor has set three principles to combat terrorism. He asserted that India will give befitting reply to every terrorist attack and the method will be decided by the country's Armed Forces. He also made it clear that India is not going to be scared of nuclear threats and the Pakistan's game of state and non-state actors will no

longer work. He said, India will consider the masters of terror and the government that patronizes terror as same.

**(S/B- PM)**

Mr. Modi said, after the dastardly terrorists attack in Pahalgam, the countrymen took a resolve to destroy the terrorists and with the valor of the armed forces, the country fulfilled that pledge. He said, India has made it clear that Pakistan will have to pay a heavy price for every terrorist attack. He also stressed that Pakistan will not get water that rightfully belongs to India, it will have to pay heavy price for playing with blood of Indians. Mr. Modi pointed out that there will be neither trade nor talk with Pakistan and the talk will only be centred on Pakistan Occupied Kashmir.

**(S/B- PM)**

**SWATI/CB/ANAND /MAIL/1654 HRS**

**GAURAV** **EP-I**
**22.05.2025**
**MEA BRIEFING**

India today reiterated its position that any India-Pakistan engagement has to be bilateral. Briefing media in New Delhi this afternoon, External Affairs Ministry spokesperson Randhir Jaiswal said talks and terror can not go together. He added that New Delhi is open to discussing the handing over to India of noted terrorists whose list was provided to Pakistan some years ago. He underlined that any bilateral discussion on Jammu and Kashmir will only be on the vacation of illegally occupied Indian territory by Pakistan. On the Indus Waters Treaty, the spokesperson said it will remain in abeyance until Pakistan credibly and irrevocably abjures its support for cross-border terrorism.

**(S/B RANDHIR JAISWAL)**

On multi party MP delegations, the spokesperson said the central idea is that this is a political mission. He says India wants to convey its resolve to fight terrorism. He said New Delhi wants to exhort the world to hold those responsible for cross border terrorism accountable. Mr Jaiswal said delegations are going to 33 nations of the world and these nations are India's strong international partners, as most of these nations are also members of the UN Security Council.

**(S/B RANDHIR JAISWAL)**

Replying to another query, the spokespersons said India expects Turkiye to strongly urge Pakistan to end its support to cross-border terrorism and take credible and verifiable actions against the terror ecosystem it has harbored for decades. He said relations are built on the basis of sensitivities to each other's concerns. The spokesperson also said that National Security Advisor Ajit Doval and the Chinese Foreign Minister and Special Representative on Boundary Issue, Wang Yi had spoken to each other on 10th May. He said the NSA conveyed India's resolute stance against cross-border terrorism emanating from Pakistan. Mr Jaiswal noted that the Chinese side is aware that mutual trust, mutual respect and mutual sensitivity remain the basis of India-China relations. On hiring of lobby firms in the US, the spokesperson says this is not a new practice and this has been in place for several

**(S/B RANDHIR JAISWAL) Suparna/1744 hrs**

**GAURAV::RZ EP-I**
**22.05.2025**
**GOA-VICE PRESIDENT**

Vice-President Jagdeep Dhankhar today emphasized the importance of reviving India's ancient knowledge systems through evidence-based validation, digitisation, translations, and cross-disciplinary studies. Speaking at Raj Bhavan in Goa after unveiling statues of Charak and Sushruta, he highlighted the need to make traditional texts accessible and relevant to contemporary challenges.

**<><><><>**
**MAHESH CHOPADE/ PANAJI/ MAIL/ 1617 HRS**

**GAURAV EP-I**
**22.05.2025**

**JAISHANKAR-ISRAELI DIPLOMATS**

India today strongly condemned the killing of Israeli diplomats in

Washington, D.C. In a social media post, External Affairs Minister Dr. S. Jaishankar said that the perpetrators must be brought to justice. He also extended his thoughts and prayers to the bereaved families and colleagues.

**<><>PALLAVI/1527 HRS**

**KAH DP-I**
**22.05.2025**

**DAY IMD WEATHER**

India Meteorological Department (IMD) has issued red alert for heavy to very heavy rainfall over parts of South Konkan, Goa, Maharashtra and Coastal Karnataka. Talking exclusively to Akashvani News, IMD Scientist Dr RK Jenamani said that a low pressure area over East Central Arabian Sea off South Konkan-Goa coast is likely to intensify into depression. He added that the onset of Monsoon over Kerala is expected within the next two to three days. Dr Jenamani said that the monsoon will reach eastern India around 27th May.

**[BYTE-JENAMANI (IN MAIL)]**

**<><>PALLAVI/1338 HRS**

**KAH DP-I**
**22.05.2025**
**MISRI JAPAN MEETING**

Foreign Secretary Vikram Misri today met Japan's Vice Minister for Foreign Affairs Takehiro Funakoshi in Tokyo, Japan. While attending the Foreign Secretary-Vice Minister Dialogue, Mr Misri conveyed India's message on zero tolerance on terror. The discussions covered advancing the India Japan Special Strategic and Global Partnership.

Mr Misri also had a meeting with Japan's Senior Deputy Foreign Minister, Hiroyuki Namazu. During the meeting, Mr Misri and Mr Namazu exchanged views on India-Japan cooperation in the Indo-Pacific region and other issues of common interest.

**<><>BHANU/BHUPENDRA/1333**